ఈ-పేపర్ తెలుగు డైలీ | 8PM

ఇయ్యాల్టి NEWS

Local 2 GlobaL

https://epaper.eyyaltynews.in/

బుధవారం 05 ఆగస్టు 2026

## ‘100’ కి ఖేల్ ఖతం.. ‘112’ కి మాస్ ఎంట్రీ..!
## తెలంగాణ పోలీస్ కిర్రాక్ ప్లాన్!

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, ఆగస్టు 5:**




మన తెలంగాణ పబ్లిక్‌కు ఇకమీదట లొల్లి లేకుంట ఒక్కటే నంబర్ భయ్యా.. ఇప్పటిదాకా పోలీసోళ్లకు 100, అంబులెన్స్‌కు, ఫైర్ ఇంజిన్లకు వేర్వేరు నంబర్లు కొట్టి సచ్చే అవసరం లేకుంట.. వాటన్నింటినీ ఒకే తాటిపైకి తెస్తూ డయల్ 112 ను మన డీజీపీ సీవీ ఆనంద్ సార్ అట్టహాసంగా స్టార్ట్ చేసిండు..హైదరాబాద్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి 24 గంటలూ పక్కా నడిచే ఈ 112 సిస్టమ్‌ల రోడ్డు ప్రమాదాలు, దోపిడీలు, గొడవలు, అక్కాచెల్లెళ్లపై వేధింపులు ఏమొచ్చినా ఒక్క కాల్ కొడితే చాలు.. ఫోన్ రాగానే ఏఐ టెక్నాలజీతో లొకేషన్ గుంజి, దగ్గర్లో ఉన్న పోలీస్, అంబులెన్స్, ఫైర్ టీమ్‌లను జట్ పట్ స్పాట్‌కు పంపుతరు.. భవిష్యత్తుల ఇంకా ఏఐ, డ్రోన్లను దింపి హెల్ప్‌ను గింత స్పీడుగా ఇయ్యాలని పోలీస్ శాఖ ఫుల్ జోష్‌లో ఉంది













# ఇంట్లోళ్లంతా ఒకే బాట..




- ♦ఒకే ఫ్యామిలీ.. పది బూత్‌లు తిరుగుడు ఇక బంద్!
- ♦లిఫ్ట్ దిగితే పోలింగ్ బూత్.. గేటెడ్ కమ్యూనిటీకు కతర్నాక్ రూట్!
- ♦రెండు ప్రాంతాలు దాటితే ఒట్టు.. గల్లీలనే పడుతది ఓటు!
- ♦ఓట్ల కత్తిరింపు జోరు ....దొంగ ఓట్లకు లేనే లేదు ఇగ సందు!
- ♦బూత్‌లల్ల జనం పరేషాన్ ఖతం..1200 మించితే కొత్త సెంటరే నిజాం!
- ♦ఎలక్షన్ కమీషన్ కిర్రాక్ ప్లాన్..

## ఒకే బూత్‌ల గుద్దుడే గుద్దుడు !

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, ఆగస్టు 5**

**ఎలక్షన్ల టైం వచ్చిందంటే చాలు.. ఓటేద్దామని పోతే ఆ బూత్ యాడ చచ్చిందిరా నాయనా అని గల్లీలంతా తిరిగేటోళ్లం. ఒకే ఇంట్ల ఉంటారు.. కానీ భర్తకు ఒక కాడ, భార్యకు ఇంకో కాడ, కొడుకుకు మల్లన్న గుడి కాడ ఓటు పడేది. ఇగ ఈ లొల్లి అంతా వద్దు.. ఫ్యామిలీ అంతా ఒకే కాడ ఓటు గుద్దడే అని ఎలక్షన్ కమీషన్ కతర్నాక్ డెసిషన్ తీసుకుంది. ఈ నెల 10వ తారీఖు కల్లా ఓటర్ల బూత్ ల సెట్టింగ్ మొత్తం పక్కాగా సెట్ చేయాలని అధికారులకు ఆర్డర్ ఇచ్చింది.**

**పక్కా లెక్కలతోటి బూత్ ల మార్పు**

ఇగ మీదట ఒక్కో బూత్ ల మునుపటి తీరుగ ఇసుక పోస్తే రాలనంత జనం ఉండరు. కరెక్ట్ గా 1200 మంది లేదా అంతకంటే తక్కువ మందికే ఒక్కో బూత్ కేటాయిస్తరు. ఎవడైనా సరే.. వాళ్ల ఇంటికి కరెక్ట్ గా రెండు కిలో మీటర్ల లోపలనే పోలింగ్ సెంటర్ ఉండేటట్టు మస్తు ప్లాన్ చేస్తున్నారు. ఊరు విడిచి పోయినోళ్లు, పైకి పోయినోళ్లు, అడ్రస్ లేనోళ్ల ఓట్లను జాబితాకెల్లి బరాబర్ పీకేస్తున్నారు. ఇప్పటికే రాష్ట్రంల ఎన్యూమరేషన్ డిజిటలైజేషన్ పని 77.66 శాతం ఖతం అయిపోయింది.

**గ్రేటర్ల గేటెడ్ కమ్యూనిటీలకే రాజయోగం**

తెలంగాణల మొత్తం 3 కోట్ల 38 లక్షల పైచిలుకు ఓటర్లుంటే.. 35,985 బూత్ లున్నాయి. పల్లెటూర్ల 21,235 ఉంటే, పట్నంల 14,750 ఉన్నాయి. అయితే మన గ్రేటర్ హైదరాబాద్ ముచ్చట చూస్తే.. ఇక్కడ ఏకంగా 9 వేల బూత్ లున్నాయి. ఇందులో సగానికి పైగా 1200 మందికి మించి ఓటర్లున్న బూత్ లే.. అందుకే గ్రేటర్ మీద ఎలక్షన్ కమీషన్ స్పెషల్ ఫోకస్ పెట్టింది. ఇగ పెద్ద పెద్ద సినిమాలు, గేటెడ్ కమ్యూనిటీల్లో ఉండేటోళ్లకు మస్తు ఆఫర్ ఇచ్చింది. వాళ్లంతా ఒకే కాడ ఓటు వేసేటట్టు.. ఆ గేటెడ్ కమ్యూనిటీల ఉండే కమ్యూనిటీ హాళ్లు, కాలనీ సంక్షేమ సంఘాల బిల్డింగుల్లోనే బూత్ లు పెట్టేందుకు రెడీ అవుతున్నరు. అంటే లిఫ్ట్ దిగి కిందకొస్తే చాలు..

ఈ దెబ్బతోటి హైదరాబాద్ ల ఉన్న బూత్ లు పెరుగుతాయా.. తగ్గుతాయ అన్నది జరంత వెయిట్ చేస్తే తెలిసిపోతుంది.

ఏది ఏమైనా పబ్లిక్ కు తిప్పలు తప్పేందుకు ఎలక్షన్ కమీషన్ మాత్రం ఓటర్ల కోసం మస్తు ప్లాన్ వేసిందనే చెప్పాలి...



## ‘ముసారాంబాగ్ బ్రిడ్జి’ లొల్లి...
### మంత్రులను స్పాట్‌కు గుంజిన ఎమ్మెల్యే వెంకటేశ్!

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, ఆగస్టు 5:**

మన అంబర్‌పేటోళ్లకు, మలక్‌పేటోళ్లకు కొన్నేండ్ల నుంచి ఈ నత్తనడక సాగుతున్న వంతెన లొల్లిపెద్ద తిప్పలొచ్చి పడ్డది.. మూసీ నది మీద కడుతున్న ముసారాబాగ్ వంతెన పనులు సాగుతలేవని, జనాలు ట్రాఫిక్ సస్తుర్రని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ మంత్రులని, అధికారులను గ్రౌండ్‌లకి గుంజిండు..మంత్రులు పొన్నం ప్రభాకర్, మహమ్మద్ అజరుద్దీన్లతో పాటు ఎమ్మెల్యే బాలాల, విహెచ్, జిహెచ్ఎంసి కమిషనర్ కర్ణన్, కలెక్టర్ ప్రియాంక అలా అందరూ కలసి వంతెన దగ్గరికొచ్చి సూడాల్సొచ్చింది. అప్పట్ల బీఆర్ఎస్ సర్కార్ హయాంలో మొదలైంది.. ఇప్పుడైనా గింత జల్దీ ముగిస్తే ఏమైతది, రోజు వేలాది మంది జనాలు ట్రాఫిక్ ఇరుక్కుట్టున్రు అని కాలేరు వెంకటేశ్ మంత్రుల ముందట పంచాయితీ పెట్టిండు. ఎమ్మెల్యే దెబ్బకి ఉలిక్కిపడ్డ మంత్రులు “ఓ ఆఫీసర్లు.. ఏండ్లకేండ్లు సాగదీయకుండా యుద్ధప్రాతిపదికన పని పూరెయ్యాలె, నాణ్యత తగ్గితే ఊరుకోం” అని గట్టిగనే వార్నింగ్ ఇచ్చిన్రు. ఇగనైనా పనులు జట్ పట్ అయితయో లేదో సూడాలె మరి....



## ‘తిరంగా యాత్ర’కు సై.. ‘ఫీజుల బకాయి’పై ఫైట్..
## హైదరాబాద్ బీజేపీ మాస్ ప్లాన్..!

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, ఆగస్టు 5:**

సిటీ బిజెపి ఆఫీస్‌ల గరంగరం పంచాయితీ జరిగింది.. హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు లంకల దీపక్ అధ్యక్షతన నాయకులంతా ఒక దగ్గరికొచ్చి పొలిటికల్ హీట్ పెంచారు. ముఖ్య అతిథిగా వచ్చిన రాజశేఖర్ రెడ్డి ... డివిజన్ల కమిటీలేసి ‘హర్ ఘర్ తిరంగా యాత్ర’ను దంచుడే అని పిలుపునిచ్చిండు. లంకల దీపక్ మాట్లాడుతూ.. సర్ పనుల స్పీడు, సభ్యత్వాల జోరు పెంచాలని, ఫీజుల బకాయి – బీజేపీ లడాయి కింద లక్ష సంతకాల ప్రోగ్రామ్‌ను దద్దరిల్లజేయాలని కార్యకర్తలకు సూటిగా చెప్పిండు..ఈ గరం గరం మీటింగ్‌లో ప్రధాన కార్యదర్శులు ఏడెల్లి అజయ్ కుమార్, డి. ప్రేమ్ కుమార్, గడ్డం వెంకట్ స్వామి, ఉపాధ్యక్షులు కన్నె రమేష్ యాదవ్, మోత్కుల శ్యామ్ రాజ్, వీణా రెడ్డి, పందిర్ల ప్రసాద్, రాహుల్ చంద్ర, కుంభాల గంగరాజు; కార్యదర్శులు శ్రవణ్ యాదవ్, పవన్ కుమార్; కోశాధికారి సూర్య ప్రకాశ్ సింగ్; ఆఫీస్ సెక్రటరీ మూల రవీందర్; మీడియా కన్వీనర్ భుజేందర్; ఐటీ ఇన్‌ఛార్జ్ రజిని; సోషల్ మీడియా కన్వీనర్ గణేష్; మోర్చాల అధ్యక్షులు రాఘవ రెడ్డి, దీపిక రాథోడ్, జబ్బర్లతో పాటు మిగిలిన కార్యవర్గమంతా హాజరై సందడి చేసిన్రు..

## మూసారాంబాగ్’ ముసలం..
### ‘పంద్రాగస్టు’ దాకనే గడువు.. చెయ్యకుంటే ధర్నా ధమాకా!

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, ఆగస్టు 5:**



మన అంబర్‌పేట మూసారాంబాగ్ బ్రిడ్జి కథ రోజుకో మలుపు తిరుగుతుంది.. ఇయ్యాల ట్రాన్స్‌పోర్ట్ మినిస్టర్ పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారు వీచ్, ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్‌లు వచ్చి స్పాట్‌ల పనులను పరిశీలించారు. పనులు స్టార్ట్ అయ్యి మూడేండ్లు కానొచ్చినా ఇంకా నత్తనడకన సాగడంపై గోల్నాక డివిజన్ బీఆర్ఎస్ లీడర్ సురేష్ గౌడ్ ఫుల్ ఫైర్ అయిండు.. ఏండ్లకేండ్లు సాగదీసి జనాన్ని ట్రాఫిక్‌ల సంపుతున్రని, పంద్రాగస్టు లోపు బ్రిడ్జి పనులు జట్ పట్ పూరెయ్యకపోతే ఊరుకోమని, ఎమ్మెల్యే నాయకత్వంలో అంబర్‌పేట్ జనమంతా రోడ్డెక్కి అక్కడే గట్టి ధర్నా చేస్తాం అని సర్కార్‌కి పక్కా వార్నింగ్ ఇచ్చిండు.

## ‘మోడీని తిడితే బిజెపి వాళ్లు కేసేసిండ్రా?’..
### రేవంత్‌రెడ్డి మాస్ మార్క్ సీక్రెట్ మైండ్ గైమ్!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, ఆగస్టు 5**



:మన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఢిల్లీ పర్యటనలో ఉన్నట్టుండి గరం గరం ముచ్చట్లతో విరుచుకుపడిండు. ఇయ్యాల ఢిల్లీల మీడియాతో చిట్‌చాట్ పెట్టి.. “ప్రధాని నరేంద్ర మోడీని తిడితే బిజెపి ఏలే రాష్ట్రాల్లో ఏనాడైనా ఒక్క కేసు నమోదు చేసిండ్రా.. కానీ మా తెలంగాణ ప్రభుత్వంలో మేం పక్కా కేసు ఫైల్ చేసి చూపించాం అని సెటైర్ల దంచుడు దంచిండు. గింతటితో ఊరుకోకుండా.. బిజెపి నాయకులు వేరే పార్టీ లీడర్లను, కాక్రోచ్ జనతా పార్టీని, పబ్లిక్‌ను, చదువుకునే పోరగాళ్లను ఏకిపారేస్తూ నోటికొచ్చినట్టు దూషిస్తున్నారు అని ఫైర్ అయిండు. ఇక ఆఫీసర్ల బదిలీల గొడవపై స్పందిస్తూ.. అధికారిని ట్రాన్స్‌ఫర్ చేయడం సర్కార్‌కున్న విచక్షణాధికారం.. దానికి కూడా రాజకీయాలు పూస్తున్నారని బిజెపి లీడర్లకు గట్టిగానే కౌంటర్ ఇచ్చిండు..



## ‘ఢిల్లీ’ల రేవంతన్న దండయాత్ర..
### ప్రాజెక్టుల క్లియరెన్స్, నీళ్ల పంచాయితీపై ఫుల్ ఫోకస్!

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, ఆగస్టు 5:**

మన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఢిల్లీ పర్యటన ఇప్పుడు పొలిటికల్ గల్లీల్లో గరంగరం సప్పుడు చేస్తుండు. ఇయ్యాల ఉదయమే కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి భూపేందర్ యాదవ్‌ను కలిసి, మన తెలంగాణల పెండింగ్‌లో ఉన్న కీలక ప్రాజెక్టులకు జట్ పట్ అటవీ క్లియరెన్సులు ఇయ్యాలని, నిధులు పటాపట్ రిలీజ్ చేయాలని వినతిపత్రం ఇచ్చిండు. నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎంపీలతో కలసి పక్కా ప్లాన్‌తో వేట మొదలెట్టిన సీఎం రేవంతన్న.. నెక్స్ట్ స్టాప్‌గా జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్‌తో భేటీ అయ్యి గోదావరి–కృష్ణా నదీ జలాల పంపిణీ, ఏపీతో ఉన్న నీళ్ల లొల్లి, కాళేశ్వరం ప్రాజెక్టు రిపేర్లపై ముచ్చట పెట్టిండు..కేంద్రంతో పక్కా పంచాయితీ పెట్టి తెలంగాణ హక్కు సాధించుడే టార్గెట్‌గా దూసుకుపోతున్రట!

## అంబర్‌పేట్‌ల బోనాల బోణి..
### గుళ్ల కమిటీలకు పోలీసుల క్లాస్ కాలింగ్..!

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, ఆగస్టు 5**



:మన అంబర్‌పేట పోరగాళ్లకు, బోనాల పండుగ కమిటీ పెద్దలకు సీఐ సాబ్ క్లాస్ కబురు పంపిండు.. ఈ ఆది, సోమవారం బోనాల పండుగ, ఘటాల ఊరేగింపులు, తొట్టెల సందడి గట్లే లొల్లి లేకుండా కిర్రాక్‌గా సాగాలని అంబర్ పేట్ ఎస్ హెచ్ వో టి.కిరణ్ కుమార్ ఒక దోస్త్ లెక్క పిలుపునిచ్చిండు. రేపు 6 తారీఖు గురువారం సాయంత్రం 05:00 గంటలకు అంబర్‌పేట్‌లోని ‘మహారాణా ప్రతాప్ ఫంక్షన్ హాల్’ల పెద్ద సమన్వయ సమావేశం పెడుతున్నమని చెప్పిండు. అంబర్‌పేట్ పరిధిలో ఉన్న గుళ్ల అధ్యక్షులు, కార్యదర్శులు, కమిటీ సభ్యులు అందరూ ఈ మీటింగ్‌కి తప్పకుండా హాజరుకావాలని సీఐ సాబ్ దండం పెట్టి మరీ కోరిండు.. పండుగంతా పక్కా శాంతియుతంగా, సంతోషంగా జరిగేటట్టు పోలీసులకు ఫుల్ సపోర్ట్ ఇయ్యాలని, ఒక్కరు కూడా గైర్హాజర్ కాకుండా జట్ పట్ వచ్చి వాలాలని గట్టిగనే చెప్పిండు

## ‘నంబర్ లేదు.. బండికి లైసెన్స్ లేదు’..
### సీఎం పేరుతో దిల్‌సుఖ్‌నగర్‌లో కారు హంగామా.!

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, ఆగస్టు 5:**




మన హైదరాబాదీ రోడ్లపై ఒక కారు నంబర్ ప్లేట్ లేకుండా పక్కా దర్జాగా చక్కర్లు కొడుతూ పబ్లిక్‌ను భయభ్రాంతులకు గురిచేస్తంది.. దిల్ సుఖ్ నగర్ సెంటర్ల నంబర్ ప్లేట్ పెట్టాల్సిన చోట “తెలంగాణ టైగర్ రేవంత్ రెడ్డి” అని రాయించుకుని, బ్యాక్ గ్లాస్‌పై సీఎం రేవంతన్న పెద్ద ఫొటో తగలబెట్టుకుని ఓవర్ స్పీడ్‌తో దూసుకుపోతున్న ఆ బండిని చూసి ప్రయాణికులు షాకైన్రు.. “ఏందిది బాస్? సామాన్యులకు ఒక న్యాయం, పెద్దోళ్లకు ఒక న్యాయమా?.. చిన్న నంబర్ సరిగ్గా లేకపోతేనే ఫైన్లు గుద్దే పోలీసోళ్లు.. అసలు నంబర్ ప్లేటే లేకుంట ఇట్ల సీఎం పేరు పెట్టుకుని రోడ్లమీద రాంగ్‌రైడ్స్ చేస్తుంటే ఏంచేస్తున్రు అని జనాలు గరంగరం అవుతున్రు. కిర్రాక్ రిపోర్టర్లు ఆ కారును కెమెరాల్లో బంధించడంతో విజువల్స్ బయటపడ్డయి. ఇంతకీ ఆ కారులో తిరుగుతున్న సీక్రెట్ ఆసామి ఎవరనేది ఇప్పుడు సిటీల పెద్ద పంచాయితీగా మారింది.!

## మాజీ డీజీ సంతకానికే ఎసరు..
## ‘ఇంటర్’ దొంగ కాలేజీల ఫోర్జరీ ధమాకా!

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, ఆగస్టు 5:**



మన సిటీ ఇంటర్ కాలేజీ యాజమాన్యాలు దొంగ దారుల్లో పిహెచ్‌డి చేసినట్టున్నది. బోర్డు అఫిలియేషన్ కోసం ‘హైడ్రా’ కమిషనర్ రంగనాథ్ సంతకం దొంగతనంగా కొట్టిన లొల్లి చల్లారకముందే.. ఇప్పుడు అగ్నిమాపక శాఖ మాజీ డీజీ నాగిరెడ్డి సంతకాలను కూడా పక్కాగా ఫోర్జరీ చేసిన కొత్త కిస్సా బయటపడ్డది.. నాగిరెడ్డి సార్ ఎప్పుడో ఫైర్ డీజీ కుర్చీ దిగిపోయి ప్రస్తుతం ఆర్టీసీ ఎండీగా పనిచేస్తుంటే.. ఈ కాలేజీ పెద్దమనుషులు మాత్రం ఆయన పాత హోదాలోనే నకిలీ ఫైర్ ఎన్‌ఓసీ కాగితాలు సృష్టించి బోర్డుకు సమర్పించిన్రు. కుర్చీలో లేని ఆఫీసర్ పేరుతో సర్టిఫికెట్లు రావడం చూసి డౌటొచ్చిన ఆఫీసర్లు తీగ లాగితే డొంకంతా కదిలింది.. మొత్తం 8 ప్రైవేటు జూనియర్ కాలేజీలు నాగిరెడ్డి ఫోర్జరీ సంతకాలతో దొంగ ఎన్‌ఓసీల దందా నడిపినట్టు తేలడంతో అధికారులు షాక్‌లో మునిగిపోయిన్రు!

ఇయ్యాల్టి NEWS
Local 2 GlobaL
https://epaper.eyyaltynews.in/



# ఆర్‌బీఐ నిర్ణయం ఎఫెక్ట్..

## స్వల్ప లాభాలతో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, ఆగస్టు 5:**

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అంచనాలకు అనుగుణంగానే కీలక వడ్డీ రేట్లను యథాతథంగా ఉంచడంతో బుధవారం దేశీయ స్టాక్ మార్కెట్లు స్వల్ప లాభాలతో ముగిశాయి. ఆర్‌బీఐ ద్రవ్య పరపతి విధాన సమీక్ష నిర్ణయాల నేపథ్యంలో రోజంతా సూచీలు పరిమిత శ్రేణిలో కదలాడాయి. చివరికి, సెన్సెక్స్ 152.05 పాయింట్ల లాభంతో 78,581.00 వద్ద స్థిరపడగా, నిఫ్టీ 9.75 పాయింట్ల స్వల్ప లాభంతో 24,624.65 వద్ద ముగిసింది. ఆర్‌బీఐ గవర్నర్ నేతృత్వంలోని మానిటరీ పాలసీ కమిటీ (ఎంపీసీ) బెంచ్‌మార్క్ రెపో రేటును 5.25 శాతం వద్ద కొనసాగించాలని నిర్ణయించింది. అలాగే, తమ తటస్థ వైఖరిని కూడా మార్చలేదు. మార్కెట్ వర్గాలు ఇదే ఆశించడంతో సూచీలపై పెద్దగా ప్రభావం కనిపించలేదు.



# ఆర్టీసీ బస్సుల్లోనూ అడ్వాన్స్ టికెటింగ్

**- మెట్రో తరహాలో ముందస్తుగా బుకింగ్**

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, ఆగస్టు 5**



హైదరాబాద్ నగర ప్రయాణికుల సౌకర్యం కోసం టీజీఎస్ ఆర్టీసీ సరికొత్త విధానం అందుబాటులోకి తీసుకువస్తుంది. బస్సు ఎక్కే ముందే టికెట్ (అడ్వాన్స్, బోర్డింగ్ టికెటింగ్) పాలసీని త్వరలో ప్రవేశపెట్టనుంది. హైదరాబాద్ మెట్రో రైలు తరహాలో ఈ విధానం ఉంటుంది. మీ టికెట్ యాప్‌లోనే ఈ ఫీచర్‌ను ఏర్పాటు చేయబోతున్నట్టు విశ్వసనీయ సమాచారం. దీంతో పాటు విద్యార్థులకు డిజిటల్ బస్‌పాస్‌లను జారీ చేసేందుకు ఆర్టీసీ తీవ్ర కసరత్తు చేస్తోంది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో 3200కి పైగా బస్సుల్లో రోజూ 26 లక్షల మంది ప్రయాణికులు రాకపోకలు సాగిస్తున్నారు. వీరిలో 70 శాతం మంది మహాలక్ష్మి పథకం కింద ఉచిత ప్రయాణికులే. రోజూ ఆర్టీసీకి రూ.6.5 కోట్ల ఆదాయం వస్తోంది. ఇందులో 23 శాతం డిజిటల్ చెల్లింపులే ఉంటున్నాయి. తాజా విధానంతో డిజిటల్ చెల్లింపుల సంఖ్య మరింత పెరగనుంది. నిత్యం ఉదయం, సాయంత్రం బస్సుల్లో అడుగు పెడదామంటే విపరీతమైన రద్దీతో భయమేస్తుంది. అంతలా ఉంటోంది రద్దీ. ఆ సమయంలో సీటు దొరక్క నిల్చుని జనాల మధ్య నుంచి టికెట్ తీసుకోవడం చాలా ఇబ్బందిగా ఉంటుంది.

# సమ్మక్క-సారక్క ప్రాజెక్టుపై చంద్రబాబుతో రేవంత్ కుమ్మక్కయ్యారు..హరీశ్ రావు

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, ఆగస్టు 5**



కర్ణాటకలో జరిగిన ముగ్గురు ముఖ్యమంత్రుల భేటీ అనంతరం సమ్మక్క-సారక్క (సమ్మక్క సాగర్) ప్రాజెక్టుకు చెందిన తెలంగాణ వాటా నీళ్లను ఆంధ్రప్రదేశ్‌కు దారాదత్తం చేసేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ సిద్ధపడిందంటూ బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడిన ఆయన... తెలంగాణ ప్రజలకు సంబంధించిన అత్యంత కీలకమైన నీటి హక్కులపై కాంగ్రెస్ ప్రభుత్వం మౌనం వహించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కర్ణాటకలో ఏపీ, తెలంగాణ, కర్ణాటక సీఎంల సమావేశం, తుంగభద్ర గేట్ల ప్రారంభోత్సవం తర్వాత సమ్మక్క సాగర్ ప్రాజెక్టుకు సంబంధించి మన రాష్ట్రానికి చెందిన 47 టీఎంసీల వాటాను ఏపీ కోసం వదులుకోవడానికి సిద్ధపడ్డారనే వార్తలు నెట్టింట వ్యాపిస్తున్నాయని... దీనిపై సీఎం రేవంత్ రెడ్డి నోరు విప్పాలని డిమాండ్ చేశారు.

# నిరసనల్లో పాల్గొనే యువత పట్ల అత్యంత సహనంతో వ్యవహరించాలి: సుప్రీంకోర్టు

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, ఆగస్టు 5**



కాక్రోచ్ జనతా పార్టీ ఆధ్వర్యంలో జరిగిన విద్యార్థి ఆందోళనలు, వాటి సందర్భంగా చోటుచేసుకున్న హింసాత్మక ఘటనలపై భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని సుప్రీంకోర్టు ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. నిరసనల్లో పాల్గొంటున్న విద్యార్థుల పట్ల అధికారులు అత్యంత విచక్షణతో, సహనంతో వ్యవహరించాలని స్పష్టం చేసింది. హింసను అదుపు చేసే నెపంతో భద్రతా బలగాలు కూడా అంతే తీవ్రస్థాయిలో ఎదురుదాడికి దిగితే పరిస్థితులు మరింత దారి తప్పే ప్రమాదముందని హెచ్చరించింది. దేశ రాజధాని ఢిల్లీతో పాటు బీహార్, రాజస్థాన్, పశ్చిమ బెంగాల్‌లలో సీజేపీ చేపట్టిన ఆందోళనలు తీవ్ర ఉద్రిక్తతలకు దారితీశాయని, జులై 20 నాటి నిరసనల్లో రాళ్లదాడి, హింస కారణంగా సార్వజనిక ఆస్తులకు జరిగిన నష్టానికి ఆ సంస్థనే బాధ్యులను చేయాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌పై విచారణ సందర్భంగా కోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది.

# సీఎం రేవంత్ రెడ్డి విదేశీ పర్యటనకు ఏసీబీ కోర్టు గ్రీన్ సిగ్నల్

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్,**



ఆగస్టు 5: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విదేశీ పర్యటనకు హైదరాబాద్‌లోని ఏసీబీ కేసుల ప్రత్యేక కోర్టు అనుమతి మంజూరు చేసింది. సంచలనం సృష్టించిన ఓటుకు నోటు కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న రేవంత్ రెడ్డి, అధికారిక పర్యటన నిమిత్తం తన పాస్‌పోర్ట్‌ను తిరిగి ఇవ్వాలని, విదేశాలకు వెళ్లేందుకు అనుమతించాలని కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ జరిపిన న్యాయస్థానం, పలు షరతులతో ఆయన విదేశీ పర్యటనకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఆగస్టు 3న జారీ చేసిన ఈ ఉత్తర్వుల ప్రకారం, సీఎం రేవంత్ రెడ్డి ఆగస్టు 17 నుంచి సెప్టెంబర్ 10 వరకు యునైటెడ్ కింగ్‌డమ్ (యూకే), అమెరికా, జర్మనీ, చైనా దేశాల్లో పర్యటించవచ్చు. అయితే, ఈ పర్యటనకు న్యాయస్థానం కొన్ని షరతులు విధించింది. రూ.1 లక్ష వ్యక్తిగత పూచీకత్తుతో పాటు ఒకరి హామీని సమర్పించాలని ఆదేశించింది.

# ఈ నెలలోనే డీలిమిటేషన్ బిల్..

## ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలు నిర్వహించనున్న కేంద్రం

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, ఆగస్టు 5:**



కొంతకాలంగా పెండింగ్‌లో ఉన్న మహిళా రిజర్వేషన్ బిల్లుతోపాటు డీ లిమిటేషన్ బిల్లులపై ముందడుగు పడనుంది. ఈ రెండు బిల్లుల్ని కేంద్రం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టబోతుంది. ఇందుకోసం ఈ వర్షాకాల సమావేశాల్లోనే ప్రత్యేక సమావేశం నిర్వహించనుంది. విశ్వసనీయ సమాచారం ప్రకారం.. ఆగస్టు 16 నుంచి 18 వరకు, మూడు రోజులపాటు ప్రత్యేక సమావేశాలు నిర్వహించాలని కేంద్రం నిర్ణయించింది. ఈ మూడు రోజులు డీలిమిటేషన్ బిల్లు, మహిళా రిజర్వేషన్ బిల్లులపై పార్లమెంట్‌లో చర్చిస్తారు. ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ఈ నెల 13న ముగుస్తాయి. అనంతరం మరో మూడు రోజుల్లోనే ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి, రెండు బిల్లులపై చర్చిస్తారు.

# మోదీకి....మార్క్ జుకర్‌బర్గ్ బహిరంగ క్షమాపణలు

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, ఆగస్టు 5:**



ప్రధాని నరేంద్ర మోడీకి మెటా సీఈఓ మార్క్ జుకర్‌బర్గ్ క్షమాపణలు చెప్పాలని పెద్ద ఎత్తున డిమాండ్ వినిపిస్తున్న క్రమంలో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఇటీవల ప్రధానికి సంబంధించిన ఓ వీడియోను ఫేస్ బుక్ డిలీట్ చేయడం పై వివాదం నెలకొంది. టెక్నికల్ గ్లిచ్ వల్ల వీడియో రిమూవ్ అయిందని, వెంటనే మోడీ వీడియోను రీ స్టోర్ చేసినట్లు మెటా యాజమాన్యం తెలిపింది. కానీ మెటా వివరణపై పార్లమెంటరీ స్థాయి కమిటీ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. దీంతో బుధవారం మెటా బృందం ఢిల్లీ వచ్చి కేంద్ర ఐటీ శాఖ మంత్రి, అధికారులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా కూడా పార్లమెంటరీ కమిటీ మెటాపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. ప్రధాని మోడీకి క్షమాపణలు చెప్పాలని, మూడు రోజుల డెడ్ లైన్ విధించినట్లు సమాచారం.

# లోన్లు తీసుకున్నవారికి శుభవార్త.. మళ్లీ కీలక వడ్డీరేట్లను మార్చని ఆర్‌బీఐ

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, ఆగస్టు 5:**

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మరోసారి కీలక వడ్డీ రేట్లలో ఎలాంటి మార్పులు చేయలేదు. ద్రవ్య విధాన కమిటీ సమావేశం తర్వాత రెపో రేటును 5.25 శాతంగానే కొనసాగిస్తున్నట్టు ఆర్‌బీఐ ప్రకటించింది. అంతర్జాతీయ ఉద్రిక్తతలు, పెరుగుతున్న వాణిజ్య అనిశ్చితి దృష్ట్యా తటస్థ వైఖరినే కొనసాగిస్తున్నట్టు వెల్లడించింది. రెపో రేటులో మార్పు లేకపోవడంతో ప్రస్తుతం ఉన్న హోమ్ లోన్, వాహన రుణం, వ్యక్తిగత రుణాల ఈఎంఐలు వెంటనే పెరగవు. కొత్త రుణాలపై కూడా బ్యాంకులు ప్రస్తుత వడ్డీ రేట్లనే కొనసాగించే అవకాశం ఉంది. ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా మాట్లాడుతూ.. అమెరికా కొత్త సుంకాలు విధించడం వల్ల ప్రపంచ వాణిజ్య పరిస్థితుల్లో అనిశ్చితి కొనసాగుతోందన్నారు. పశ్చిమాసియా సంక్షోభం ప్రభావంతో ముడి చమురు ధరలు, ఆర్థిక మార్కెట్లు ఇంకా ఒడుదొడుకులకు లోనవుతున్నాయని చెప్పారు.



# టీవీకే తొలి బడ్జెట్..

## ఉచిత ల్యాప్‌టాప్‌లు, కొత్త పుంతలు తొక్కుతున్న సంక్షేమ పథకాలు

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, ఆగస్టు 5:**

తమిళనాడు రాష్ట్రంలో ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఎవరూ ఊహించని విదంగా టీవీకే పార్టీ గెలిచి.. స్టార్ హీరో విజయ్ సీఎంగా బాధ్యతలు చేపట్టిన విషయం తెలిసిందే. అయితే అధికారంలోకి వచ్చిన తర్వాత తొలి సారి టీవీకే పార్టీ ఈ రోజు అసెంబ్లీలో బడ్జెట్ ను ప్రవేశ పెట్టింది. ఈ బడ్జెట్ లో అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు తొలి ప్రాధాన్యత ఇచ్చినట్లు తెలుస్తుంది. రాష్ట్ర ఆర్థిక మంత్రి మరియా విల్సన్ ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్‌లో విద్య, యువత సంక్షేమం, మహిళా సాధికార, మౌలిక సదుపాయాల కల్పనకు అత్యధిక ప్రాధాన్యతనిచ్చారు. 2036 నాటికి తమిళనాడును 1.5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని బడ్జెట్ ప్రసంగంలో ప్రకటించారు. మొత్తం 4,11,852 కోట్ల భారీ బడ్జెట్ ను విజయ్ ప్రభుత్వం ప్రకటించింది.



# యూపీఐ చెల్లింపులపై ఛార్జీలు.. ఆర్‌బీఐ గవర్నర్ కీలక వ్యాఖ్యలు




**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, ఆగస్టు 5:**

యూపీఐ లావాదేవీలపై 'మర్చంట్ డిస్కౌంట్ రేట్ (ఎండీఆర్) విధించే అంశంపై ఇప్పుడే నిర్ణయానికి రావడం తొందరపాటవుతుందని ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా స్పష్టం చేశారు. డిజిటల్ చెల్లింపుల వ్యవస్థను బలోపేతం చేయాలంటే దాని నిర్వహణ వ్యయాన్ని ఎవరో ఒకరు భరించాల్సిందేనని, అయితే ఆ భారం నేరుగా సాధారణ వినియోగదారులపైనే పడుతుందని ఇప్పుడే చెప్పలేమని తెలిపారు. ద్రవ్య విధాన సమీక్ష అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో మల్హోత్రా మాట్లాడుతూ.. యూపీఐపై ఎండీఆర్ అంశం ఇంకా ప్రారంభ దశలోనే ఉందన్నారు. ప్రభుత్వం చట్ట సవరణ ప్రక్రియలో ఉందని, తుది నిర్ణయం వచ్చే వరకు వేచి చూడాల్సిందేనని చెప్పారు.



# నాకు 8 సెకన్‌లలో నిద్రపడుతుంది.. ఎన్డీయే రాజ్యసభ సభ్యులతో ప్రధాని మోదీ

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, ఆగస్టు 5**

ఎన్డీయే నుంచి కొత్తగా రాజ్యసభ కు ఎన్నికైన ఎంపీలకు ప్రధాని నరేంద్ర మోదీ పలు కీలక సూచనలు చేశారు. బుధవారం పార్లమెంట్ సమావేశాలకు ముందు అల్పాహారం సందర్భంగా ఆయన కొత్త ఎంపీలతో దాదాపు గంటపాటు సమావేశమయ్యారు. జూన్‌లో జరిగిన రాజ్యసభ ఎన్నికల తర్వాత తొలిసారిగా పార్లమెంటులో అడుగుపెట్టిన ఎంపీలలో బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ కూడా ఉన్నారు. వ్యక్తిగత ప్రవర్తన సహా రాజ్యసభలో ప్రతిపక్షాలతో ఎలా వ్యవహరించాలనే అంశాలపై వారికి మోదీ దిశానిర్దేశం చేశారు..తన వ్యక్తిగత దినచర్య గురించి పలువురు ఎంపీలు అడుగగా ప్రధాని స్పందించారు. తాను నిద్రకు ఉపక్రమిస్తే ఎనిమిది సెకన్లలోపే నిద్ర పట్టేస్తుందని చెప్పారు. రోజుకు కేవలం మూడు గంటలు మాత్రమే నిద్రపోతానని తెలిపారు. జీవితంలో ఉత్తమ ఫలితాలు సాధించాలంటే వర్తమానంలో జీవించడం ఎంతో ముఖ్యమని ప్రధాని అన్నారు. ఈ క్రమంలో ఉన్న సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# ఏడాదికి 1.80 లక్షల మంది రోడ్డు ప్రమాదాల్లో మృతి: నితిన్ గడ్కరీ




**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, ఆగస్టు 5:**

భారత్‌లో ప్రతి ఏడాది సగటును సుమారు 1.80 లక్షల మంది రోడ్డు ప్రమాదాలకు బలి అవుతున్నట్లు కేంద్ర రవాణాశాఖ మంత్రి నితిన్ గడ్కరీ తెలిపారు. ఇయ్యాల ఆయన రాజ్యసభలో ప్రశ్నోత్తరాల సమయంలో మాట్లాడారు. చాలా బాధాకరమైన విషయమని, రోడ్డు ప్రమాదాల వల్ల ప్రతి ఏడాది ఇండియాలో 1.80 లక్షల మంది మరణిస్తున్నారని మంత్రి పేర్కొన్నారు. ప్రమాదాలను తగ్గించే అంశంపై చర్యలు తీసుకోవాలని ఎంపీ సుధానమూర్తి ప్రశ్న వేశారు. అందమైన రో?డ్లు ఉన్నాయని, కానీ ప్రమాదాల సంఖ్య పెరుగుతోందని, ఇది రోడ్ల వల్ల కాదు అని, డ్రైవర్లు సరిగా నడపలేకపోవడం వల్లే అని సుధామూర్తి అన్నారు.



# హర్మ్యూజ్‌ను తెరుస్తారా.. తీవ్ర దాడులను ఎదుర్కొంటారా..? ఇరాన్‌కు డొనాల్డ్ ట్రంప్ మాస్ వార్నింగ్

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, ఆగస్టు 5:**

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇరాన్‌కు మరోసారి తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. హర్మ్యూజ్ జలసంధి ని సాధ్యమైనంత త్వరగా తెరవాలని, లేదంటే తీవ్రమైన దాడులు ఎదుర్కోవాల్సి ఉంటుందని వార్నింగ్ ఇచ్చారు. ఇరాన్‌తో తమ చర్చలు సానుకూలంగా సాగుతున్నా వాటిని ఆ దేశం బహిరంగంగా ఖండించడం ఆశ్చర్యకరంగా ఉందన్నారు. ఈసారి చర్చల నుంచి వెనక్కి తగ్గితే పరిణామాలు అత్యంత తీవ్రంగా ఉంటాయని టెహ్రాన్ ను హెచ్చరించారు. రెండో ప్రపంచ యుద్ధం తర్వాత అతిపెద్ద దాడికి అమెరికా సిద్ధమవుతున్న సమయంలో ఇరాన్ తమను సంప్రదించి చర్చలకు రావాలని కోరిందని ట్రంప్ ఈ సందర్భంగా పేర్కొన్నారు.

ట్రెండింగ్, క్రైం
ఇయ్యాల్టి NEWS
Local 2 GlobaL
https://epaper.eyyaltynews.in/

# సెప్టెంబర్ వరకు వేచి ఉండండి.. ఓజీ-2పై తమన్ అప్డేట్

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, ఆగస్టు 05:**

OG 2'పై తమన్ కిర్రాక్ అప్‌డేట్.. ఫ్యాన్స్‌కి సెప్టెంబర్‌లో పూనకాలే.. మొత్తానికి మన పవర్ స్టార్ పవన్ కల్యాణ్ OG 2 సినిమా ఆలస్యం అవుతుందనే వార్తలతో కాస్త అప్‌సెట్ అయిన ఫ్యాన్స్‌కి మ్యూజిక్ డైరెక్టర్ తమన్ క్రేజీ బూస్టర్ డోస్ ఇచ్చాడు. రీసెంట్‌గా జరిగిన 'కొరియన్ కనకరాజు' ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో పవర్ స్టార్ ఫ్యాన్స్ »OG.. OG.. అని అరుస్తుంటే, "ఇంకా ఆగస్టులోనే ఉన్నాం.. సెప్టెంబర్ వరకు ఆగండి, మళ్లీ మీసం తిప్పాలి కదా!" అని తమన్ ఇచ్చిన స్టేట్‌మెంట్‌తో రచ్చ లేచిపోయింది. పవన్ కల్యాణ్ పుట్టినరోజు సందర్భంగా సెప్టెంబర్‌లో ఏదో ఒక సాలిడ్ సర్ప్రైజ్ లేదా గ్లింప్స్ రావడం పక్కా అని టాక్.సుజీత్ డైరెక్షన్‌లో రాబోతున్న ఈ సినిమా అప్‌డేట్ విన్న ఫ్యాన్స్ అంతా "ఏముందిరా భాయ్.. సెప్టెంబర్‌లో థియేటర్లు షేక్ కావడం ఖాయం!" అని పండగ చేసుకుంటున్నారు.







## లైట్‌లో మెరిసిపోతూ.. యషిక అందాలు !

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, ఆగస్టు 05:**

మొత్తానికి మన యషికా ఆనంద్ సూర్యకాంతి వెలుగులో మస్తు గ్లామరస్ పోజ్ ఇచ్చి సోషల్ మీడియాలో రచ్చ లేపుతోంది. చిరుతపులి ప్రింట్ క్రాప్ టాప్ వేసుకొని, పొడవటి అలల లాంటి జుట్టు అట్లా ఒక పక్కకు వేసి ఇచ్చిన పోజ్ చూస్తే ఎవరైనా సరే దిమాక్ ఖరాబ్ కావాల్సిందే. ఎండ వెలుగులో ఆమె లుక్ వేరే లెవెల్ మెరుస్తోంది. ప్రస్తుతం ఈ ఫోటో నెట్‌లో ఫుల్ ట్రెండింగ్‌లో ఉంది, చూసినోళ్లంతా "ఏముందిరా భాయ్!" అని ఫిదా అయిపోతున్నరు.

# బ్లాక్ టాప్‌లో జ్యోతి రాయ్ మస్తు రచ్చ..

## ఛాతీపై టాటూతో చూపు తిప్పుకోకుండా !

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, ఆగస్టు 05**

: మన జ్యోతి రాయ్ (జ్యోతి పూర్వజ్) తన కాన్ఫిడెంట్ లుక్స్‌తో, పవర్ ఫుల్ స్క్రీన్ ప్రెజెన్స్‌తో అదరగొట్టేస్తోంది. బ్లాక్ ట్యాంక్ టాప్‌లో, పొడవటి అలల లాంటి నల్లటి జుట్టును అలా విరబోసి, కళ్లతోనే మాయ చేస్తూ కిర్రాక్ పోజ్ ఇచ్చింది. అన్నిటికంటే ముఖ్యంగా ఛాతీ మీద ఉన్న పక్షి-సీతాకోకచిలుక టాటూ హైలైట్‌గా అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ఎక్స్‌ప్రెసివ్ లుక్స్‌తో ఉన్న ఈ పిక్ ప్రస్తుతం నెట్‌లో ఫుల్ ట్రెండింగ్‌లో ఉంది.





# రిసార్ట్ పిక్‌తో యుక్తి తరేజా... కిర్రాక్ పోజ్‌కు నెటిజన్లు ఫిదా!

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, ఆగస్టు 05:**

యుక్తి తరేజా రిసార్ట్‌లో ఇచ్చిన గ్లామరస్ పోర్ట్రెయిట్ పిక్‌తో సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. లుక్ చూస్తే మాత్రం వేరే లెవెల్ ఉంటుంది, నెట్‌లో ఫుల్ బజ్ క్రియేట్ చేస్తోంది. ఒక పక్క ఈ గ్లామర్ హడావుడి నడుస్తుండగానే, ఇంకోపక్క అమ్మడు బిజీ సినిమా సినిమాలు కూడా లాగించేస్తోంది. తెలుగులో దీక్షిత్ శెట్టి పక్కన 'కెజెక్యూ: కింగ్ జాకీ క్వీన్' సినిమా చేస్తుండగా, కన్నడలో నిఖిల్ కుమారస్వామి సరసన ఒక క్రేజీ ప్రాజెక్ట్ లైన్‌లో పెట్టింది. సోషల్ మీడియాలో ఈ క్యూట్ అండ్ గ్లామరస్ ఫోటోలు చూసినోళ్లంతా "ఏముందిరా భాయ్.. లుక్ కిర్రాక్ ఉంది!" అని తెగ షేర్లు కొడుతున్నరు.

# రూ.12.5 కోట్ల బిజినెస్..

## బాక్సాఫీస్ వద్ద 'కొరియన్ కనకరాజు' రచ్చ లేపేనా!

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, ఆగస్టు 05:**




మొత్తానికి మన మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ 'కొరియన్ కనకరాజు' సినిమాతో థియేటర్లలో రచ్చ లేపడానికి రెడీ అయిపోయాడు. మేర్లపాక గాంధీ డైరెక్షన్‌లో, తమన్ మ్యూజిక్‌లో వస్తున్న ఈ సినిమా ప్రీ-రిలీజ్ థియేట్రికల్ బిజినెస్ రెండు తెలుగు రాష్ట్రాల్లో కలిపి రూ.10.50 కోట్లు, వరల్డ్ వైడ్‌గా రూ.12.50 కోట్లకు పక్కాగా క్లోజ్ అయిపోయింది. ఆగస్టు 7న విడుదల కానున్న ఈ సినిమా సేఫ్ అయి హిట్టు కొట్టాలంటే బాక్సాఫీస్ దగ్గర రూ.13.50 కోట్ల షేర్ రాబట్టాల్సి ఉంది. ఇప్పటికే ఆగస్టు 6న ప్రీమియర్లు వేస్తున్నట్టు మేకర్స్ పైసా వసూల్ అప్‌డేట్ ఇచ్చారు. మరి మన కనకరాజు థియేటర్లలో ఏ లెవెల్లో గిలిగింతలు పెడతాడో చూడాలి!

# భార్యను నరికిండు.. దర్గాలో పడేసిండు..

## సైలెంట్‌గా స్టేషన్‌కు పోయి లొంగిపోయిండు!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, ఆగస్టు 05:**

మన సంగారెడ్డి జిల్లా నాగల్‌గిద్ద మండలం ఇరాక్‌పల్లిలో మైండ్ బ్లాంక్ అయ్యే ఘోరం జరిగింది. ఫ్యామిలీ పంచాయితీలు, డౌట్ల గొడవలతో సయ్యద్ ముల్తాన్ అనేటోడు కట్టుకున్న భార్య ఇర్ఫానాను కత్తితో విచక్షణారహితంగా పొడిచి దారుణంగా నరికేసిండు. పంచాయితీ పెట్టి వారం కిందనే ఇంట్లోకి తెచ్చుకున్న భార్యను హత్య చేసి, బాడీని విలేజ్‌లోని దర్గాలో పీర్ల ముందల పడేసిండు. తర్వాత ఏమీ తెలియనట్టు నాగల్‌గిద్ద పోలీస్ స్టేషన్‌కు పోయి లొంగిపోయిండు. పంచాయితీ అయి వారం కాకముందే జరిగిన ఈ రాక్షస పనికి ఊరోళ్లంతా "ఏం దిమాక్ రా భాయ్.. ఇంత దారుణమా!" అని షాక్ అవుతున్నరు.





# పాముతో గంట సేపు ఫైట్..

## ఓనర్ల కోసం ప్రాణాలిచ్చిన పెంపుడు కుక్క విశ్వాసానికి సలామ్!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, ఆగస్టు 05:**

మొత్తానికి జంతువులకు ఉన్న విశ్వాసానికి మనుషులెవ్వరూ సాటిరారని ప్రూవ్ చేసే ఒక ఎమోషనల్ ఇన్సిడెంట్ యూపీలో జరిగింది. ఓ ఇంట్లోకి సడన్‌గా డేంజరస్ విషనాగు దూసుకొస్తే, అది ఇంట్లో ఉన్నోళ్ల మీదికి పోకుండా పెంపుడు కుక్క గంట సేపు దాన్ని అడ్డుకొని నెక్స్ట్ లెవెల్ ఫైట్ చేసింది. పోరాటంలో పామును ఖతం చేసి ఇంట్లో ఉన్న వాళ్లను కాపాడింది కానీ, పాము కరవడంతో బాడీలో పాయిజన్ ఎక్కి ఆ డాగ్ కూడా అక్కడికక్కడే ప్రాణాలు వదిలేసింది. కళ్లముందే తమ ప్రాణాలు కాపాడి జీవం వదిలిన ఆ మూగజీవి త్యాగాన్ని చూసి ఓనర్లు కన్నీళ్లు పెట్టుకోగా, నెటిజన్లు మాత్రం "విశ్వాసమంటే ఇదిరా భాయ్.. నీ త్యాగానికి జోహార్లు" అంటూ సలామ్ కొడుతున్నారు.

# 81 ఏండ్ల ముసలామెతో 24 ఏండ్ల పోరని లవ్ స్టోరీ...

## సదివితే దిమాక్ ఖరాబ్ కావాల్సిందే!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, ఆగస్టు 05:**

మొత్తానికి "లవ్‌కి ఏజ్ తో పనేముందిరా భాయ్" అని ప్రూవ్ చేస్తూ ఒక క్రేజీ లవ్ స్టోరీ సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. ఫ్రాన్స్‌కు చెందిన 81 ఏళ్ల బామ్మ, సెనెగల్‌కు చెందిన 24 ఏళ్ల కుర్రోడు ఆన్‌లైన్‌లో కనెక్ట్ అయి ఫుల్ ప్రేమలో పడిపోయారు. రెండేళ్లుగా వీడియో కాల్స్, మెసేజ్‌లతో రచ్చ చేసిన వీళ్లు.. రీసెంట్‌గా ఎయిర్‌పోర్ట్‌లో కలుసుకొని గట్టిగా హగ్ చేసుకున్న వీడియో నెట్‌లో ఫుల్ వైరల్ అవుతోంది. అంతేకాదు, ఈ సెప్టెంబర్‌లోనే పెళ్లి పీటలు కూడా ఎక్కబోతున్నారట.. ఈ వింత జోడీని చూసి కొందరు "ప్రేమంటే ఇదేరా" అని కామెంట్లు పెడుతుంటే, మరికొందరేమో "ఏండో ఏమోరా భాయ్.. ఏం నడుస్తుందో అర్థం అయితలే" అని తలలు పట్టుకుంటున్నారు.





# ఆరెంజ్ చీరలో రోజ్ సర్ధానా ..

## లుక్ చూస్తే దిమాక్ ఖరాబ్ కావాల్సిందే!

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, ఆగస్టు 05:**

మొత్తానికి మన రోజ్ సర్దానా బీచ్‌లో ట్రెడిషనల్ అండ్ మోడ్రన్ మిక్స్ లుక్‌తో అదరగొట్టేస్తోంది. బ్రైట్ ఆరెంజ్ కలర్ చీర, దానికి మ్యాచ్ అయ్యే పోల్కా డాట్స్ బ్లౌజ్ వేసుకొని బీచ్ ఒడ్డున ఇచ్చిన పోజ్ చూస్తే వేరే లెవెల్ ఉందంటే! పద్ధతిగా ఉంటూనే మైండ్ బ్లాకింగ్ గ్లామర్‌తో అందరినీ ఆకట్టుకుంటోంది. ఈ అద్భుతమైన బీచ్ పిక్ ప్రస్తుతం సోషల్ మీడియాలో ఫుల్ ట్రెండింగ్ అవుతుండగా, చూసినోళ్లంతా "ఏముందిరా భాయ్.. పోజ్ రచ్చ!" అని కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు.

ON BEHALFOF RRR MEDIA PVT LIMITED ..2-3-606/49/4.. PATELNAGER.. AMBER PET, HYDERABAD, TELNGANA.. 500013, EDITOR: RAMANRAJU RATHNA, RNI NO TG/2024/1093.. email:ramannews9@gmail.com..phon 9949152838, 7013794396